# ముస్లిం వనిత

## كتاب المرأة المسلمة – تلغو

المكتب التعاوني للدعوة والإرشاد
وتوعية الجاليات بالزلفي

☎+966164234466 +966164234477

# المرأة المسلمة

أعده وترجمه للغة التلغو

**المكتب التعاوني للدعوة والإرشاد و توعية الجاليات بالزلفي**

الطبعة الثالثة: ١٤٤٠/٠٦هـ


ح **المكتب التعاوني للدعوة والإرشاد و توعية الجاليات بالزلفي**

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

**المكتب التعاوني للدعوة والإرشاد و توعية الجاليات بالزلفي**

المرأة المسلمة- الزلفي، ١٤٣٠هـ

ردمك:٨-٩٠-٨١٣-٩٩٦٠

(النص: لغة تلغو)

١- المرأة المسلمة ٢- الاسلام والمجتمع أ- العنوان

ديوي ٢١٩.١ ٢١/١٤٧٤

رقم الايداع: ٢١/١٤٧٤

ردمك: ٨-٩٠-٨١٣-٩٩٦٠

# విషయసూచిక

## ముస్లిం వనిత


5 ఇస్లాంలో స్త్రీ స్థానం

8 స్త్రీ యొక్క సామాన్య హక్కులు

11 భర్తపై భార్య హక్కులు

13 పర్ద (పర్ద ప్రగతికి అడ్డు ఏ మాత్రం కాదు)

17 హైజ్ (బహిష్టు), నిఫాసుల ధర్మములు

17 హైజ్ (బహిష్టు) కాలము, దాని గడువు

18 అసాధారణ బహిష్టు, దాని రకాలు

19 బహిష్టు యొక్క ధర్మములు

22 ఇస్తిహాజా (గడువు దాటి వచ్చే రక్తం) ఆదేశాలు

23 ఇస్తిహాజా ధర్మములు

23 నిఫాస్ (పురిటి రక్తస్రావం), దాని ధర్మములు

24 బహిష్టు మరియు కాన్పులను ఆపడం

# ముస్లిం వనిత

## ఇస్లాంలో స్త్రీ స్థానం

ఇస్లాం ధర్మంలో స్త్రీలకున్న హక్కులను గురించి చర్చించే ముందు ఇతర మతాల్లో స్త్రీలకున్న హక్కులు, వాటి వ్యవహారం స్త్రీల పట్ల ఎలా ఉంది అనేది వివరించడం చాలా ముఖ్యం.

గ్రీకుల వద్ద స్త్రీ అమ్మబడేది మరియు కొనబడేది. ఆమెకు ఏ హక్కూ లేకుండింది. సర్వ హక్కులు పురుషునికే ఉండినవి. ఆస్తిలో వారసత్వం లేకుండా తన స్వంత సొమ్ములో ఖర్చు పెట్టే హక్కు కూడా లేకుండింది. ప్రఖ్యాతి గాంచిన అచ్చటి తత్వవేత్త సుఖరాత్ (Socrates the philosopher 469-399BC) ఇలా అన్నాడు. "స్త్రీ జాతి ఉనికి ప్రపంచం యొక్క అధోగతి మరియు క్షీణత్వానికి ఒక మూల కారణం. స్త్రీ ఒక విషమాలిన చెట్టు తీరు, చూపుకు ఎంతో అందంగా ఉంటుంది కాని పక్షులు దాన్ని తిన్న వెంటనే చనిపోతాయి".

రోమన్లు స్త్రీకి ఆత్మయే లేదనేవారు. వారి వద్ద స్త్రీకి ఏలాంటి విలువ, హక్కు లేకుండింది. "స్త్రీకి ఆత్మ లేదు" అనడం వారి నినాదంగా ఉండింది. అందుకే వారిని స్థంబాలకు బంధించి కాగిన నూనె వారి దేహాలపై పోసి వారిని బాధించేవారు. ఇంతకంటే ఘోరంగా నిర్దోషులైన స్త్రీలను గుఱ్ఱపు తోకతో కట్టి వారు చనిపోయేంత వరకు గుఱ్ఱాన్ని పరిగెత్తించేవారు.

మన భారత దేశంలో మరో అడుగు ముందుకు వేసి భర్త చనిపోతే భార్యను కూడా సతీసహగమనం చేయించేవారు.

చైనీయులు స్త్రీ యొక్క ఉదాహరణ ధన సంపాదనను మరియు మంచితనాన్ని నశింపజేసే నీటితో ఇచ్చేవారు. భార్యని అమ్మడం ఒక

హక్కుగా భావించేవారు. అదే విధంగా సజీవంగా దహనం చేయుట ఒక హక్కుగా భావించేవారు.

హవ్వా, ఆదమును కవ్వించి చెట్టు నుంచి పండు తినిపించిందని యూదులు స్త్రీ జాతినే శపించబడినదిగా భావించేవారు. స్త్రీ బహిష్టు రాలయినపుడు తనుండే గృహము, తను ముట్టుకునే ప్రతి వస్తువు కూడా అపరిశుభ్రమవుతుందని భావించేవారు. తనకు సోదరులుంటే తన తండ్రి ఆస్తిలో వచ్చే భాగం తనకు ఇచ్చేవారు కారు.

క్రైస్తవులు స్త్రీని షైతాన్ (దయ్యం, పిశాచం) యొక్క ద్వారముగా భావించేవారు. ఒక క్రైస్తవ పండితుడు స్త్రీ విషయంలో ఇలా ప్రస్తావించాడు: "స్త్రీ మానవ పోలిక గలది కాదు". బోనావెన్టూర్ (Saint Bonaventure 1217 - 1274) ఇలా చెప్పాడు: "మీరు స్త్రీని చూసి మానవుడే కాదు. క్రూర జంతువని కూడా అనుకోకండి. మీరు చూసేది షైతాన్ మరియు వినేది కేవలం పాము ఈలలు".

ఇంగ్లీషు వారి చట్టం "Common law" ప్రకారమయితే గత అర్ధ శతాబ్దంలో స్త్రీ పౌరుల తరగతులోని ఏ తరగతిలో కూడా లెక్కించబడక పోయేది. మరియు స్త్రీకి స్వంతగా ఏ హక్కు లేకుండింది. చివరికి తను ధరించే దుస్తులు కూడా తన అధికారంలో లేకుండినవి. క్రీ.శ. 1567న స్కాట్ల్యాండ్ పార్లమెంటులో ఏ చిన్న అధికారం కూడా స్త్రీకి ఇవ్వకూడదన్న ఆదేశం జారి చేశారు. హెన్రి8th (Henry VIII) పరిపాలనలో బ్రిటిష్ పార్లమెంటు స్త్రీ అపరిశుభ్రత గలది గనుక బైబిల్ చదవకూడదని చట్టం జారి చేసింది. 1586వ సంవత్సరం ఫ్రాన్సులో ఒక సమ్మేళనం ఏర్పాటు చేసి స్త్రీ మనిషేనా, లేదా అని చర్చించి చివరికి మనిషే కాని పురుషుని సేవ కొరకు పుట్టించబడిందన్న నిర్ణయానికి వచ్చారు. క్రీ.శ. 1805 వరకు బ్రిటిషు చట్టం "భర్త తన భార్యను అమ్ముట యోగ్యమే" అని యుండింది.

మరియు వారు భార్య యొక్క ధర ఆరు పెన్సులు (Six pence ie Half Schillng) నిర్ణయించారు.

అరబ్బులు ఇస్లాంకు ముందు స్త్రీని చాలా నీచంగా చూసేవారు. ఏ స్థాయి లేకుండా, ఆస్తిలో హక్కు లేకుండా ఉండింది. అనేక అరబ్బులు తమ బిడ్డలను సజీవంగా దహనం చేసేవారు.

స్త్రీ జాతి భరించే ఈ అన్యాయాన్ని తొలగించుటకు, స్త్రీ పురుషులు ఒకటే మరియు పురుషులకున్న విధంగా వారికి హక్కులున్నవి అని చాటి చెప్పుటకు ఇస్లాం ధర్మం వచ్చింది. ఇదే విషయాన్ని దివ్య గ్రంథం ఖుర్ఆన్ లో సృష్టికర్త అయిన అల్లాహ్ ఇలా తెలిపాడు:

﴿يَا أَيُّهَا النَّاسُ إِنَّا خَلَقْنَاكُمْ مِنْ ذَكَرٍ وَأُنْثَى وَجَعَلْنَاكُمْ شُعُوبًا وَقَبَائِلَ لِتَعَارَفُوا إِنَّ أَكْرَمَكُمْ عِنْدَ اللهِ أَتْقَاكُمْ إِنَّ اللهَ عَلِيمٌ خَبِيرٌ﴾ [الحجرات:١٣]

**{మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుని నుండి, ఒకే స్త్రీ నుండి సృష్టించాము. తరువాత మీరు ఒకరినొకరు పరిచయం చేసు కునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలుగానూ చేశాము. వాస్తవానికి మీలో అందరికంటే ఎక్కువ భయభక్తులు కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవపాత్రుడు}. (హుజురాత్ 49: 13).**

﴿وَمَنْ يَعْمَلْ مِنَ الصَّالِحَاتِ مِنْ ذَكَرٍ أَوْ أُنْثَى وَهُوَ مُؤْمِنٌ فَأُولَئِكَ يَدْخُلُونَ الْجَنَّةَ وَلَا يُظْلَمُونَ نَقِيرًا﴾ [النساء:١٢٤]

**{మంచి పనులు చేసేవారు పురుషులైనా, స్త్రీలైనా వారు గనక విశ్వాసులైతే స్వర్గంలో ప్రవేశిస్తారు. వారికి రవ్వంత అన్యాయం కూడా జరగదు}. (నిసా 4: 124).** మరో చోట దివ్య ఖుర్ఆన్ ఇలా తెలుపుతుందిః

﴿وَوَصَّيْنَا الْإِنْسَانَ بِوَالِدَيْهِ حُسْنًا ...﴾. [العنكبوت:٨]

**{తన తల్లిదండ్రుల పట్ల సద్భావంతో మెలగమని మేము మానవునికి ఉపదే-శించాము}. (అన్ కబూత్ 29: 8)**. ప్రవక్త ఇలా ఉపదేశించారు.

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ **أَكْمَلُ الْمُؤْمِنِينَ إِيمَانًا أَحْسَنُهُمْ خُلُقًا وَخِيَارُكُمْ خِيَارُكُمْ لِنِسَائِهِمْ خُلُقًا.** الترمذي ١١٦٢

**"విశ్వాసులలో సంపూర్ణ విశ్వాసం గలవారు సద్వర్తన గలవారు. మీలో మంచివారు తమ భార్యల పట్ల మంచితనముతో మెలిగే వారు"**. (తిర్మిజి).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى رَسُولِ الله ﷺ فَقَالَ: يَا رَسُولَ الله مَنْ أَحَقُّ النَّاسِ بِحُسْنِ صَحَابَتِي قَالَ: **(أُمُّكَ)** قَالَ: ثُمَّ مَنْ قَالَ: **(ثُمَّ أُمُّكَ)** قَالَ: ثُمَّ مَنْ قَالَ: **(ثُمَّ أُمُّكَ)** قَالَ: ثُمَّ مَنْ قَالَ: **(ثُمَّ أَبُوكَ).**

ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇలా ప్రశ్నించాడు, 'నా సద్వ ర్తనలకు, సేవలకు అందరికంటే ఎక్కువ హక్కు గలవారెవరు?' అని, **"నీ తల్లి"** అని చెప్పారు ప్రవక్త. అతను 'మళ్ళీ ఎవరు' అని అడిగాడు. దానికి ప్రవక్త **"నీ తల్లి"** అని చెప్పారు. 'మళ్ళీ ఎవరు' అని అడగ్గా **"నీ తల్లి"** అని చెప్పారు. మళ్ళీ ఎవరు అని అడిగినప్పుడు **"నీ తండ్రి"** అని ప్రవక్త బదులిచ్చారు. (బుఖారి 5971, ముస్లిం 2548).

ఇస్లాం స్త్రీ గురించి ఏమంటుందనే దానికి ఇది ఒక సంక్షిప్త విషయం. మరీ వివరానికి తరువాతి పేజీలు చదవండి.

# స్త్రీ యొక్క సామాన్య హక్కులు

స్త్రీకు కొన్ని సామాన్య హక్కులున్నవి. వాటిని స్వయంగా స్త్రీలు తెలుసుకొనుట మరియు పురుషులు వాటిని వారి కొరకు అంగీకరించుట ఎంతయినా అవసరం. స్త్రీలు తమ ఈ హక్కులను తమిష్టానుసారం వినియోగించుకోవచ్చును.

## సంక్షిప్తంగా ఆ హక్కులు ఇవిః

1- స్వామ్యం (Ownership): బిల్డింగ్, పంటలు, పొలాలు, ఫ్యాక్టరీలు, తోటలు, బంగారం, వెండి మరియు అన్ని రకాల పశువులు. వీటన్నిట్లో స్త్రీ తను కోరినవి తన యాజమాన్యంలో ఉంచుకో వచ్చును. స్త్రీ భార్య, తల్లి, బిడ్డ మరియు చెల్లి, ఇలా ఏ రూపములో ఉన్నా, పై విషయాలు తన అధికారంలో ఉండ వచ్చును.

2- వివాహ హక్కు, భర్తను ఎన్నుకునే హక్కు. భర్తతో జీవితం గడపడంలో నష్టం ఏర్పడినపుడు వివాహ బంధాన్ని తెంచుకొని, విడాకులు కోరే హక్కు. ఇది స్త్రీ యొక్క ప్రత్యేక హక్కు అనడంలో ఏ సందేహం లేదు.

3- విద్యః తనపై విధిగా ఉన్న విషయాలను నేర్చుకునే హక్కు. ఉదాః అల్లాహ్ గురించి, తన ప్రార్థనలు మరియు వాటిని చేసే విధానం తెలుసుకొనుట తనపై విధిగా ఉన్న హక్కులు. తను ఎలాంటి ప్రవర్తన అవలంభించాలి, ఏలాంటి సంస్కారం, సభ్యత పాటించాలి అనే విషయాలు తెలుసుకొనుట ప్రతి స్త్రీ హక్కు. అల్లాహ్ ఆదేశం:

﴿ **فَاعْلَمْ أَنَّهُ لَا إِلَهَ إِلَّا اللهُ** ... ﴾. [محمد:١٩]

**{అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైనవాడు ఎవడు లేడని బాగా తెలుసుకో}. (ముహమ్మద్ 47: 19).** ప్రవక్త ఇలా చెప్పారుః

**طَلَبُ الْعِلْمِ فَرِيضَةٌ عَلَى كُلِّ مُسْلِمٍ.** [ابن ماجة ٢٢٤]

**"విద్యనభ్యసించడం ప్రతి ముస్లింపై విధిగా యుంది".** (ఇబ్ను మాజ).

4- దానధర్మం: తన స్వంత ధనము నుంచి తను కోరుకున్నట్లు తనపైగాని, ఇతరులపై గానిః వారు తన భర్త అయినా, సంతానమ యినా,

తండ్రి లేక తల్లి అయినా ఖర్చు చేయవచ్చును. హద్దుకు మించి, వ్యర్థమైన ఖర్చు చేయ కూడదు. (చేసినచో, దాన్ని నిరోధించడం ఆమె బాధ్యుని విధి). ఖర్చు చేయడంలో పురుషుని కున్నంత అధికారం స్త్రీలకూ ఉంది.

5– ప్రేమించే, అసహ్యించే హక్కు: సద్గుణముగల స్త్రీలను ప్రేమించి, వారి ఇంటికి వెళ్ళడం, వారికి బహుమానంగా ఏదైనా పంపడం, వారితో కలం స్నేహం చేయడం, వారి క్షేమసమాచారాలు తెలుసు కోవడం, వారి బాధల సమయాన వారిని పరామర్శించడం. (భార్య తన భర్త, ఇతర స్త్రీలు తమ బాధ్యుల అనుమతితో చెయ్యాలి). మరియు దుర్గుణం గలవారిని అసహ్యించి, అల్లాహ్ సంతృప్తి కొరకు వారితో దూరముండటం.

6– వాంగ్మూలం: తన స్వంత ధనం నుంచి తన జీవితములోనే మూడవ వంతు ధనము గురించి తను కోరినవారికి వసియ్యత్ (వాఙ్మూలం) చేయ వచ్చును. తను చనిపోయిన తరువాత ఆమె ఆ వసియ్యత్ ను ఏలాంటి అభ్యంతరం లేకుండా జారి చేయించ వచ్చును. ఎందుకనగా వసియ్యత్ ప్రతి ఒక్కరి స్వంత విషయం. పురుషులకున్న విధంగానే స్త్రీలకు కూడా ఆ హక్కుంది. ప్రతి ఒక్కరు అల్లాహ్ నుంచి సత్ఫలితం కోరుట చాలా ముఖ్యం. కాని ఈ వసియ్యత్ మొత్తం ఆస్తిలో మూడిట్లో ఒక వంతుకన్న ఎక్కువ ఉండకూడదు.

7– దుస్తులు ధరించడంలో తినిష్టానుసారం పట్టు బట్టలు, బంగారము ధరించవచ్చును. ఇవి రెండూ పురుషులపై నిషిద్ధము. కాని ధరించి కూడా నగ్నంగా ఉన్నట్లనిపించే దుస్తులు ధరించ కూడదు. అంటే శరీర సగభాగం లేక నాల్గవ భాగం మాత్రమే దరించుట, లేక తలను, మెడను మరియు వదను కొంగుతో, పైటతో కప్పియుంచక పోవుట. ఈ స్థితిలో కేవలం తన భర్త ఎదుట మాత్రం ఉండవచ్చును.

8– భర్త కొరకు సింగారం చేయుట, సుర్మా, కాటిక పెట్టుకొనుట, ఇతర

యోగ్యమైన వస్తువులతో సింగారించుకొనుట, భర్త ఇష్టపడే మంచి దుస్తులు ధరించుట యోగ్యమే. కాని అవిశ్వాస స్త్రీలు మరియు వేశ్యలు ధరించే డ్రెస్సులు ధరించక, సందేహాత్మక వస్త్రాల నుండి దూరముండుటయే మంచిది.

9- తినే త్రాగే విషయాల్లో తమకు నచ్చినది తినత్రాగ వచ్చును. పురుషులకు వేరు స్త్రీలకు వేరు అని ఏమీ లేదు. పురుషులకు యోగ్య-మున్నదే స్త్రీలకు ఉంది. పురుషులకు నిషిద్ధమున్నదే స్త్రీలకు నిషిద్ధమున్నది. అల్లాహ్ (సూరె ఆరాఫ్ 7: 31)లో ఈ విధంగా బోధించాడుః

﴿ ...وَكُلُوا وَاشْرَبُوا وَلَا تُسْرِفُوا إِنَّهُ لَا يُحِبُّ الْمُسْرِفِينَ ﴾. [الأعراف:٣١]

**{తినండి త్రాగండి, మితిమీరకండి. అల్లాహ్ మితిమీరేవారిని ప్రేమించడు}. (సూర ఆరాఫ్ 7: 31).**

## భర్తపై భార్య హక్కులు

స్త్రీ యొక్క ప్రత్యేక హక్కుల్లో ఆమె పట్ల ఆమె భర్తపై ఉన్న హక్కులు. ఇవి తన భర్త హక్కులు ఆమెపై ఉన్న విధంగనే ఉన్నవి. ఉదాః అల్లాహ్ మరియు ప్రవక్త అవిధేయతకు గురి చేయని భర్త ఆజ్ఞలు పాటించడం. అతనికి భోజనాలు వండి పెట్టడం. పడకను బాగుంచడం. సంతానాన్ని పోషించి, మంచి శిక్షణ ఇవ్వడం. అతని ధన, మానమును కాపాడడం. తన మానాన్ని కాపాడుతూ, యోగ్యమైన అలంకరణ వస్తువులను ఉపయోగించి అతని కొరకు సింగారించుకొనడం. ఇవి స్త్రీపై ఉన్న తన భర్త హక్కులు.

ఒక స్త్రీ పట్ల తన భర్తపై ఉన్న హక్కుల్లో అల్లాహ్ ఆదేశాను సారం సంక్షిప్తంగా కొన్ని హక్కులు క్రింద తెలుసుకుందాము.

﴿ ...وَلَهُنَّ مِثْلُ الَّذِي عَلَيْهِنَّ بِالْمَعْرُوفِ ... ﴾. [البقرة:228]

**{మగవారికి మహిళలపై ఉన్నటువంటి హక్కులే ధర్మం ప్రకారం మహిళలకు కూడా మగవారిపై ఉన్నాయి}. (బఖర 2: 228).**

ప్రతి విశ్వాసిని తన ఈ హక్కులను గుర్తెరిగి ఏలాంటి సిగ్గు పడక మరియు భయపడకుండా తన హక్కులను పొందాలని మేము ఇచ్చట పేర్కొన్నాము. భర్త ఆమెకి ఈ హక్కులను పూర్తిగా ఇవ్వడం అతనిపై విధిగా ఉంది. ఒక వేళ ఆమె స్వయంగా తన ఈ హక్కులను వదులుకుంటే పర్వాలేదు.

**భర్తపై ఉన్న భార్య హక్కులు ఇవిః**

1- కలిమిలోనైనా, లేమిలోనైనా భార్య యొక్క పోషణ, వస్త్ర, చికిత్స మరియు గృహ వసతులు మొదలగునవి తను ఏర్పాటు చేయాలి.

2- ఆమె ధన, ప్రాణ, మానములను మరియు ఆమె ధర్మాన్ని కాపాడాలి. పురుషునికి స్త్రీపై అధికారమివ్వబడింది గనుకు అధికారి విధి ఏమనగా తనకు దేనిపై అధికారమివ్వబడిందో దాన్ని రక్షించటం, కనిపెట్టి ఉండటం.

3- ధర్మానికి సంబంధించిన విషయాలను ఆమెకు నేర్పే బాధ్యత భర్తది. అతనిలో నేర్పే శక్తి లేకుంటే, స్త్రీల విద్య బోధన ప్రత్యేక సమావేశాల్లోః మస్జిదులో లేక బడిలో వెళ్ళి నేర్చుకొనుటకు అను మతివ్వాలి. అచ్చట ఉపద్రవం లేకుండా శాంతి ఉండాలి. ఇద్దరిలో ఏ ఒక్కరికి కూడా ఏలాంటి నష్టం కలిగే భయం ఉండకూడదు.

4- భార్యతో సద్వర్తనతో మెలగాలి. అల్లాహ్ ఆదేశం ఇలా ఉందిః {వారితో సద్భావంతో జీవితం గడపండి}. (నిసా 4: 19). సద్వర్తనతో మెలిగి మంచి విధంగా సంసారం చేయుట అనగా భార్యతో కాపురం చేయుట ఒక హక్కు. దాన్ని పూర్తి చెయ్యాలి. ఆమెను దూషించి, తిట్టి బాధ కలిగించరాదు. ఏలాంటి భయం లేని భారాన్ని ఆమెకు అప్పగించరాదు.

మాట మరియు తన ప్రవర్తన ద్వారా మంచిగా వ్యవహరించాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహిహి వసల్లం ఇలా చెప్పారుః "మీలో మంచివారు ఎవరయ్యా అంటే తమ భార్యల పట్ల మంచితనముతో మెలిగేవారే. నేను నా భార్యల పట్ల మంచిగా మెలిగేవాణ్ణి. (తిర్మిజి 3895).

## పర్ద

కుటుంబ జీవితం విఛ్ఛిన్నం కాకుండా, అధోగతి వైపునకు పోకుండా సురక్షితంగా ఉండాలని ఇస్లాం చాలా ప్రోత్సహించింది. మనిషి సుఖంగా ఉండి, సమాజం పరిశుద్ధంగా ఉండుటకు, దాన్ని మంచి సభ్యత, మంచి గుణాల యొక్క బలమైన అడ్డుతో రక్షణ కల్పించి కాపాడింది. ఈ గుణాలను పాటిస్తే భావోద్రేకాలు ఉద్భ వించవు. మనోవాంఛలకు తావు ఉండదు. ఉపద్రవాలకు తావు ఇచ్చే కోరికల్ని కూడా ఆపుటకు అడ్డు ఖాయం చేసి స్త్రీ పురుషులు తమ కంటి చూపులను క్రిందికి జేసుకోవాలని ఆదేశించింది.

స్త్రీ యొక్క గౌరవానికి, తన మానము యొక్క అవమానము కాకుండా బధ్రంగా ఉండుటకు, నీచ మనస్సు గలవారు మరియు అల్లకల్లోలం సృష్టించేవారు ఆమె నుంచి దూరముండటకు, గౌరవ మర్యాదల విలువ తెలియని మూర్ఖుల నుంచి బధ్రంగా ఉండుటకు, విషపూరితమైన చూపులకు కారణమగు ఉపద్రవాలను అడ్డుకొనుటకు, స్వయంగా స్త్రీ గౌరవము, తన మానము యొక్క భద్రతకు అల్లాహ్ "పర్ద" యొక్క ఆజ్ఞ ఇచ్చాడు.

ముఖము, రెండు అర చేతులు తప్ప పూర్తి శరీరము కానరాకుండా "పర్ద" చేయుట విధి అనీ, పరపురుషుల ఎదుట తన అలంకరణను, వంపుసొంపులను బహిరంగ పర్చకూడదనీ ధర్మ వేత్తలు ఏకీభవించారు. రెండు అర చేతులు మరియు ముఖం విషయంలో ధర్మవేత్తలు

బేధాభిప్రాయంలో పడి రెండు గ్రూపులయ్యారు. ప్రతి ఒక్కరి వద్ద తమ అభిప్రాయం ప్రకారం ఆధారాలున్నవి. "పర్ద" ధరించుట విధి అని, దాని హద్దును గూర్చి అనేక ఆధారాలు గలవు. ప్రతి ఒక్కరూ వాటి నుంచే ఆధారము తీసుకున్నారు. తమ అభిప్రాయానికి వ్యెతిరేకమున్న ఆధారాలకు ఎన్నో హేతువులు (కారణాలు) చెప్పారు. అల్లాహ్ ఆదేశాలు ఇలా ఉన్నవిః

﴿ وَإِذَا سَأَلْتُمُوهُنَّ مَتَاعًا فَاسْأَلُوهُنَّ مِنْ وَرَاءِ حِجَابٍ ذَلِكُمْ أَطْهَرُ لِقُلُوبِكُمْ وَقُلُوبِهِنَّ ﴾.

**{ప్రవక్త భార్యలను మీరు ఏదైనా అడగవలసి ఉంటే తెరచాటున ఉండి అడగండి. ఇది మీ హృదయాల మరియు వారి హృదయాల పరిశుద్ధత కొరకు ఎంతో సముచితమైన పద్ధతి}. (33: అహ్ జాబ్: 53).**

﴿ يَا أَيُّهَا النَّبِيُّ قُلْ لِأَزْوَاجِكَ وَبَنَاتِكَ وَنِسَاءِ الْمُؤْمِنِينَ يُدْنِينَ عَلَيْهِنَّ مِنْ جَلَابِيبِهِنَّ ذَلِكَ أَدْنَى أَنْ يُعْرَفْنَ فَلَا يُؤْذَيْنَ وَكَانَ اللهُ غَفُورًا رَحِيمًا ﴾

**{ఓ ప్రవక్తా! నీ భార్యలకు, నీ కూతుళ్ళకు, విశ్వాసుల స్త్రీలకు తమ దుప్పట్ల కొంగులను తమపై వ్రేలాడ తీసుకోమని చెప్పు. వారు గుర్తింప బడటానికీ, వేధింపబడకుండా ఉండేందుకు ఇది ఎంతో సముచితమైన పద్ధతి, అల్లాహ్ క్షమించేవాడు కరుణించు వాడునూ}. (33: అహ్ జాబ్: 59).**

﴿ وَقُلْ لِلْمُؤْمِنَاتِ يَغْضُضْنَ مِنْ أَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوجَهُنَّ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا مَا ظَهَرَ مِنْهَا وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلَى جُيُوبِهِنَّ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا لِبُعُولَتِهِنَّ... ﴾ [النور:31]

**{ఓ ప్రవక్తా! విశ్వసించిన మహిళలకు ఇలా చెప్పు: తమ చూపులను కాపాడుకోండి అని, తమ మర్మాంగాలను రక్షించుకోండి అని, తమ అలంకరణను ప్రదర్శించవద్దని - దానంతటఅదే కనిపించేది తప్ప - తమ వక్షః స్థలాలను ఓణి అంచులతో కప్పుకోవాలని, వారు తమ అలంకరణను వీరి ముందు తప్ప మరెవరి ముందు ప్రదర్శించ కూడదని: భర్త ....}. (24: నూర్ :31).**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర భార్య ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్హా ఇలా చెబుతున్నారు: "స్త్రీలు దుప్పట్లు కప్పుకొని వచ్చి ప్రవక్త వెనక **ఫజ్ర్** నమాజు చేసేవారు. నమాజైన తర్వాత వారు తిరిగి ఇండ్లకు పోతుండగా చీకటి కారణంగా గుర్తింప బడేవారు కారు". (సునన్ నసాయి). ఫాతిమ బిన్తె మున్జిర్ రహిమహుల్లాహ్ చెప్పారు: "మేము ఇహ్రాం (హజ్ లేక ఉమ్రా) స్థితిలో ఉండగా మా కొంగులను ముఖముపై వ్రేలాడ తీసుకునే వారిమి. అప్పుడు అస్మా బిన్తె అబీ **బక్ర్** రజియల్లాహు అన్హా మాతో ఉన్నారు. (ముఅత్త ఇమాం మాలిక్. హజ్/ తఖ్మీరుల్ ముహ్రిమి వజ్ హహు). ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖించారు: "వలసవచ్చిన (ముహాజిర్) మహిళలను అల్లాహ్ కరుణించుగాకా! మొదటి సారి {తమ వక్షః స్థలాలను ఓణి అంచులతో కప్పుకోవాలని} దివ్య ఖుర్ఆన్ ఆయతు అవతరించినపుడు తమ దుప్పట్లను చింపుకొని కప్పుకున్నారు". (బుఖారి: 4758).

ఇవే గాకా ఇంకా అనేక ఆధారాలున్నవి. పైన తెలిపిన ప్రకారం ఏ బేధాభిప్రాయాలు ఉన్నా, అందరు కూడా అనారోగ్య స్థితిలో డాక్టరు వద్దకు వెళ్ళుట లాంటి అగత్య పరిస్థితిలో స్త్రీ తమ ముఖ ముపై ఉండే ముసుగును తెరువ వచ్చనీ, ఉపద్రవాలు జనించే ఆస్కారమున్నపుడు తెరవ కూడదని ఏకీభవించారు. ఎవరయితే ముఖానికి "పర్ద" వర్తించదని అన్నారో వారు సయితం ఉపద్రవాలు జనించే భయమున్నపుడు "పర్ద" చేయాలని

ఒప్పుకుంటారు. ఈ రోజుల్లో భక్తులు, పుణ్యాత్ములు అరుదై ఎటు చూసినా సంక్షోభం వ్యాపించియుంది. నీచులు, దుర్మార్గులు అనేకమైపోయారు. ఈ సమయాల్లో "పర్ద" ప్రాముఖ్యత చాలా ఉంది.

అదే విధంగా కుటుంబమూ, దాని గౌరవ మర్యాదలూ, నీతినడవడికలూ బధ్రంగా ఉండుట కొరకు కూడా స్త్రీ పరుషుల విశృంఖలత (కలయిక)ను ఇస్లాం నిషేధిస్తుంది. ఉపద్రవముల, సంక్షోభముల ద్వారాలను మూసి వేయాలని ప్రోత్సహిస్తుంది. స్త్రీ బయటకు వెళ్ళుట, పురుషుల్లో కలసి విచ్చలవిడిగా తిరుగుట, ముఖముపై "పర్ద" లేకుండా ఉండుట వలన భావోద్రేకాలు ఉద్భవించును. పాపాల కారణాలు అతి సులువై, పాపము చేయుట మరీ సులభమగును. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః

﴿ وَقَرْنَ فِي بُيُوتِكُنَّ وَلَا تَبَرَّجْنَ تَبَرُّجَ الْجَاهِلِيَّةِ الأُولَى... ﴾ [الأحزاب:٣٣]

**{మీరు ఇళ్ళలోనే ఉండిపోండి. పూర్వపు అజ్ఞాన కాలంలో మాదిరిగా అలంకరణను ప్రదర్శిస్తూ తిరగకండి}. (33: అహ్ జాబ్: 33)**. మరో ఆదేశం:

﴿ وَإِذَا سَأَلْتُمُوهُنَّ مَتَاعًا فَاسْأَلُوهُنَّ مِنْ وَرَاءِ حِجَابٍ ذَلِكُمْ أَطْهَرُ لِقُلُوبِكُمْ وَقُلُوبِهِنَّ ﴾. [الأحزاب:٥٣]

**{ప్రవక్త భార్యలను మీరు ఏదైనా అడగవలసి ఉంటే తెరచాటున ఉండి అడగండి. ఇది మీ హృదయాల మరియు వారి హృదయాల పరిశుద్ధత కొరకు ఎంతో సముచితమైన పద్దతి}. (33: అహ్ జాబ్: 53)**.

ప్రవక్త స్త్రీ పురుషుల కలయికను చాలా కఠినంగా వారించారు. అంతేకాదు ఈ కలయికనూ ప్రార్థన సమయాల్లో, ఆ ప్రాంతాల్లో కూడా ఉండకూడదని తాకీదు చేశారు.

స్త్రీకి పురుషులున్న చోట పోవుట చాలా అవసరముండీ, తన ఈ అవసరానికి సహాయపడువారెవరూ లేనియడల లేక స్వయంగా తనకు లేదా తనబిడ్డలకు వారి పోషణ ఖర్చులు తెచ్చువారు లేనియడల, ఈ విధమైన మరేతర అవసరమునకై పోదలుచు కుంటే పోవచ్చు, కాని ధర్మశాస్త్ర హద్దుబాట్లను గుర్తుంచుకొని ఇస్లామీయ "యూనీఫాం"లో అనగా పూర్తి "పర్ద"తో తన అలంకరణ ప్రదేశాలను బహిర్గతం చేయకుండా పురుషుల కలయిక (ఇఖ్తిలాత్) నుంచి దూరముండి తన అవసరాలను తీర్చుకోవాలి.

నీతి గుణాల, కుటుంబముల సంరక్షణ కొరకు ఇస్లాం ఇచ్చిన మరో ఆదేశమేమనగా ఏ స్త్రీ కూడా పరపురుషులతో ఒంటరిగా ఉండకూడదు. అతని భర్త లేక అతని "మహ్రమ్" (వివాహ నిషిద్ధ బంధువు) లేకుండానే పరపరుషునితో ఒంటరిగా ఉండుటను ప్రవక్త చాలా గట్టిగా వారించారు. ఎందుకనగా షైతాన్ ఈ ఒంటరితనములో మనసులను చెడగొట్టి, అశ్లీల కార్యాలు చేయించే ప్రయత్నంలో ఉంటాడు.

## "హైజ్", "నిఫాసు"ల ధర్మములు

"హైజ్" (బహిష్టు) కాలము, దాని గడువుః

స్త్రీలకు ప్రతి నెలా జరిగే రక్తస్రావాన్ని హైజ్ అంటారు.

1- వయస్సు: ఎక్కువ శాతం 12 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సులో హైజ్ వస్తుంది. ఈ పరిస్థితి ఆరోగ్యము, వాతవరణము మరియు ప్రాంతాన్ని బట్టి ముందుగాని తరువాత గాని కావచ్చు.

2- కాలపరిమితి: కనీసం ఒక రోజు. గరిష్ఠ కాలపరిమితి 15 రోజులు.

గర్భిణి యొక్క బహిష్టుః సామాన్యంగా గర్భము నిలిచిన తరువాత రక్త స్రావముండదు. గర్భిణీ ప్రసవ వేదనతో ప్రసవించడానికి రెండు మూడు

రోజుల ముందు రక్తము చూసినచో అది "నిఫాసు" అగును. ఒకవేళ ప్రసవ వేదన లేనిచో అది "నిఫాసు" కాదు, బహిష్టు కాదు. ఇస్తిహాజా అగును. దీని ఆదేశాలు క్రింది పంక్తుల్లో వస్తున్నాయి.

## అసాధారణ బహిష్టు:

### అసాధారణ బహిష్టు రకాలు:

1- ఎక్కువ లేక తక్కువ. ఉదా: ఒక స్త్రీ యొక్క (బహిష్టు కాలం) సాధారణంగా ఆరు రోజులు. కాని ఒక సారి ఏడు రోజులు కావచ్చును. ఏడు రోజుల అలవాటుండి ఆరు రోజులకే పరిశుద్ధం కావచ్చు.

2- వెనక లేక ముందు. ఉదా: నెలారంభంలో అలవాటుండి నెలాఖరులో కావచ్చు. నెలాఖరులో అలవాటుండి నెలారంభంలోనే కావచ్చు. వెనక లేక ముందు అయినా, ఎక్కువ లేక తక్కువ రోజులు అయినా, ఎప్పుడు రక్తస్రావం అవుతూ చూసిందో అప్పుడే బహిష్టు, ఎప్పుడు ఆగి పోతుందో అప్పుడే పరిశుభ్రమయినట్లు.

3- బహిష్టు రోజుల మధ్యలో లేదా చివరిలో పరిశుభ్రతకు కొంచం ముందు పసుపు రంగు తీరు లేదా ఎరుపు రంగు కలసిన చీము తీరు రక్తము చూచినచో అది బహిష్టు రక్తస్రావమే అగును. బహిష్టు స్త్రీలకు వర్తించే ఆదేశము ఆ స్త్రీకి వర్తించును. ఒకవేళ పరిశుభ్రత పొందిన తరువాత అలా వస్తే అది బహిష్టు రక్తస్రావము కాదు.

4- ఒక రోజు రక్తస్రావముండడము మరో రోజు ఉండక పోవడం. ఇది రెండు రకాలుగా కావచ్చు.

అ- ఇది ఎల్లపుడూ ఉన్నచో "ముస్తహాజ" కావచ్చును. "ముస్తహాజా"లకు వర్తించే ఆదేశాలే ఆమెకు వర్తించును.

ఆ– ఎల్లపుడూ కాకుండా, ఎప్పుడయినా ఒకసారి జరిగి, ఆ తరువాత పరిశుభ్రం కావచ్చు. ఎవరికయినా రక్తస్రావం జరుగుతూ ఒక రోజుకన్నా తక్కువ సమయంలో ఆగిపోతే అది పరిశుద్ధత కాదు. పరిశుద్ధత ఒక రోజుకన్నా తక్కువ సమయంలో ఆగినందుకు కాదు. కాని ఇంతక ముందు జరిగిన దాన్ని బట్టి చివరి రోజుల్లో ఏ విధంగా ఆగిపోయిందో అది గుర్తుంచుకున్నా లేదా తెల్లటి ద్రవం వచ్చినా (తెల్ల బట్ట అయినా) ఆగిపోతుందన్న సూచనలు.

5– రక్తస్రావం మాత్రం కనబడడము లేదు కాని బహిష్టు రోజుల మధ్య లేక పరిశుద్ధమగుటకు కొంచెం ముందు తడిగా ఉన్నట్లు గ్రహించినచో అది బహిష్టు. ఒకవేళ పరిశుద్ధ అయిన తరువాత ఉంటే అది బహిష్టు కాదు.

## బహిష్టు యొక్క ధర్మములు

1– నమాజ్: బహిష్టు స్త్రీ పై ఫర్జ్, సున్నత్, నఫిల్ అన్ని విధాల నమాజులు నిషిద్ధం. చేసినా అది నెవరవేరదు. కాని కనీసం ఒక రకాత్ చేయునంత సమయం దాని మొదట్లో లేక చివరిలో లభించినచో ఆ నమాజు తప్పక చేయవలెను. మొదటి దానికి ఉదాహరణః సూర్యాస్తమయం అయ్యాక మగ్రిబ్ యొక్క ఒక రకాత్ చేయునంత సమయం దాటాక బహిష్టు అయినచో, ఆమె పరిశుద్ధ అయిన తర్వాత ఆ మగ్రిబ్ నమాజు 'ఖజా' చేయ వలెను. ఎందు కనగా ఆ నమాజు యొక్క ఒక్క రకాతు చేయునంత సమయం పొందిన పిదపనే బహిష్టు అయింది. ఇక చివరి దానికి ఉదాహరణః సూర్యోదయానికి ముందు ఒక రకాత్ మాత్రమే చేయునంత సమయం ఉన్నపుడు పరిశుద్ధమయితే, (స్నానం చేశాక) ఆ ఫజ్ర్ నమాజ్ 'ఖజా' చేయాలి. ఎందుకనగా రక్తస్రావం ఆగిన తరువాత ఆమె ఒక్క రకాత్ చేయునంత సమయం పొందినది.

ఇక **జిక్ర్,** తక్బీర్, తస్బీహ్, అల్ హందులిల్లాహ్, తినుత్రాగినప్పుడు

బిస్మిల్లాహ్ అనడం హదీసు మరియు ధర్మ విషయాలు చదవడం, దుఆ మరియు దుఆపై ఆమీన్ అనడం, ఖుర్ఆన్ పారాయణం వినడం, చూస్తూ నోటితో కాకుండా గ్రహించి చదవడం, తెరిచియున్న ఖుర్ఆనులో లేదా బ్లాక్ బోర్డ్ పై వ్రాసియున్న దాన్ని చూస్తూ మనస్సులో చదవడం నేరం కాదు. యోగ్యమే. ఏదైనా ముఖ్య అవసరం: టీచర్గా ఉన్నపుడు లేదా పరీక్ష సమయాల్లో చదవడం, చదివించడం తప్ప ఇతర సమయాల్లో నోటితో చదవకపోవడం మంచిది.

2- రోజా (ఉపవాసము): ఫర్జ్, నఫిల్ అన్ని విధాల రోజాలు నిషేధం. కాని ఫర్జ్ రోజాలు తరువాత ఖజా (పూర్తి) చేయాలి. రోజా స్థితిలో బహిష్టు అవుతే ఆ రోజా కాదు. అది సూర్యాస్తమయముకు కొన్ని నిమిషాల ముందైనా సరే. అది ఫర్జ్ రోజా అయి ఉంటే ఇతర రోజు ల్లో పూర్తి చేయాలి. సూర్యాస్తమయమునకు కొద్ది క్షణాల ముందు రక్తస్రావం అయినట్లు అనిపించి, అలాకాకుండా సూర్యాస్తమయము తరువాతనే అయితే ఆ రోజా పూర్తయినట్లే. ఉషోదయం అయిన కొద్ది క్షణాల తరువాత పరిశుద్ధమయితే ఆ దినము యొక్క రోజా ఉండరాదు. అదే ఉషోదయానికి కొద్ది క్షణాలు ముందు అయితే రోజా ఉండాలి. స్నానం ఉషోదయం తరువాత చేసినా అభ్యంతరం లేదు.

3- కాబా యొక్క తవాఫ్ (ప్రదక్షిణం): అది నఫిలైనా, ఫర్జ్ అయినా అన్నీ నిషిద్ధం. హజ్ సమయంలో తవాఫ్ తప్ప ఇతర కార్యక్ర మాలుః సఫా మర్వా సఈ, అరఫాత్ మైదానంలో నిలవడం, ముజ్ద లిఫా, మినాలో రాత్రులు గడపడం, జమ్రాతులపై రాళ్ళు రువ్వడం మొదలగునవన్నీ పూర్తి చేయాలి. ఇవి నిషిద్ధం కావు. పరిశుద్ధ స్థితిలో తవాఫ్ చేసిన వెంటనే లేక సఫా మర్వా సఈ మధ్యలో బహిష్టు ప్రారంభమయితే ఆ హజ్ లో ఏలాంటి లోపముండదు.

4- బహిష్టు స్త్రీ మస్జిదులో నిలువ కూడదు. అది నిషిద్ధం.

5– సంభోగం: భార్య రజస్సుగా ఉన్నపుడు భర్త ఆమెతో సంభోగించడం నిషిద్ధం. భర్త సంభోగాన్ని కోరుతూ వచ్చినా భార్య అంగీకరించడం కూడా నిషిద్ధం. పురుషుని కొరకు అతని భార్య ఈ స్థితిలో ఉన్నపుడు ఆమెతో సంభోగం తప్ప ముద్దులాట మరియు కౌగలించుకొనుట లాంటి విషయాలన్నీ అల్లాహ్ అనుమతించాడు.

6– విడాకులుః భార్య రజస్సుగా ఉన్నపుడు విడాకులివ్వడం నిషిద్ధం. ఆమె ఆ స్థితిలో ఉన్నపుడు విడాకులిచ్చినా అతడు అల్లాహ్, ఆయన ప్రవక్త యొక్క అవిధేయుడయి ఒక నిషిద్ధ కార్యాన్ని చేసినవాడవుతాడు. కనుక అతడు విడాకులను ఉపసంహరించుకొని ఆమె పరిశుద్ధురాలయిన తరువాత విడాకు లివ్వాలి. అప్పుడు కూడా ఇవ్వకుండా మరోసారి బహిష్టు తరువాత పరిశుద్ధురాలయ్యాక ఇష్టముంటే ఉంచుకొనడం లేకుంటే విడాకులివ్వడం మంచిది.

7– స్నానం చేయడం విధిగా ఉందిః పరిశుద్ధురాలయిన తరువాత సంపూర్ణంగా తలంటు స్నానం చేయుట విధి. తల వెంట్రుకలు కట్టి (జెడ వేసి) ఉన్నచో వాటిలో నీళ్ళు చేరని భయమున్నచో అవి విప్పి అందులో నీళ్ళు చేర్పించవలెను. నమాజు సమయం దాటక ముందు పరిశుద్ధమయినచో ఆ సమయంలో ఆ నమాజును పొందుటకు స్నానం చేయడంలో తొందర పడుట కూడా విధిగా ఉంది. ప్రయాణంలో ఉండి నీళ్ళు లేనిచో, లేదా దాని ఉపయోగములో ఏ విధమైనా హాని కలిగే భయమున్నచో, లేక అనారోగ్యం వల్ల హాని కలిగే భయమున్నచో స్నానానికి బదులుగా "తయమ్ముం"[1] చేయవలెను. తరువాత నీళ్ళు లభించిన లేక ఏ కారణమయితే అడ్డగించిందో అది తొలిగిపోయిన తరువాత స్నానం చేయవలెను.

---

(1) దాని విధానం ఇదిః ఒక సారి రెండు చేతులు భూమిపై కొట్టి ముఖముపై ఒకసారి మరియు మణికట్ల వరకు చేతులపై ఒకసారి తుడుచుకోవాలి.

# "ఇస్తిహాజ", దాని ఆదేశాలు

ఎప్పుడూ ఆగకుండా, ఆగినా నెలలో కేవలం రెండు మూడు రోజులు మాత్రమే ఆగి ప్రతి రోజు అవుతూ ఉండే రక్తస్రావమును "ఇస్తిహాజ" అంటారు. కొందరు 15 రోజులకంటే అధికంగా వస్తే అది "ఇస్తిహాజ" అని అన్నారు.

ముస్తహాజ యొక్క మూడు స్థితులుః

(ఇస్తిహాజలో ఉన్న స్త్రీని ముస్తహాజ అనబడును).

1- ఇస్తిహాజకు ముందు బహిష్టు యొక్క కాలపరిమితి ఎన్ని రోజు లనేది గుర్తుండవచ్చు. ఆ మొదటి కాలపరిమితి ప్రకారం అన్ని రోజులు బహిష్టు రోజులని లెక్కించాలి. అప్పుడు బహిష్టు ఆదేశాలే ఆమెకు వర్తించును. మిగితా రోజులు ఇస్తిహాజ రోజులుగా లెక్కించాలి. అప్పుడు ఆమె ముస్తహాజ స్త్రీలకు సంబంధించిన ఆదేశాలను పాటించాలి. దీని యొక్క ఉదాహరణః ఒక స్త్రీకి ప్రతి నెలారంభంలో ఆరు రోజులు బహిష్టు వచ్చేది. కాని ఒకసారి ఆ కాలం దాటినప్పటికీ ఆగలేదు. అలాంటపుడు ఆ నెల మొదటి ఆరు రోజులు బహిష్టు రోజులుగానూ ఆ తరువాతవి ఇస్తిహాజ రోజులుగానూ లెక్కించ వలెను. ఆరు రోజుల తరువాత స్నానం చేసి నమాజు కూడా చేయాలి. అప్పుడు రక్తస్రావం జరుగుతూ ఉన్నా పరవాలేదు.

2- మొదటిసారి బహిష్టు అయి, ఆగకుండా ఇస్తిహాజ జరుగుతూ ఉంటే బహిష్టు రోజుల గడువు తెలిసే వీలు లేకుంటే అలాంటప్పుడు బహిష్టు రక్తము మరియు ఇస్తిహాజ రక్తములో భేదమును తెలుసుకోవాలి. బహిష్టు రక్తము ఎక్కువ ఎర్రగా ఉంటుంది కాబట్టి నలుపుగా లేక దుర్వాసనగా లేక చిక్కగా ఏర్పడును. ఈ మూడిట్లో ఏ ఒక్క విధంగానున్నా అప్పుడు బహిష్టు ఆదేశాల్ని పాటించాలి. ఎప్పుడయితే ఇవి మారునో అప్పటి నుండి

ఇస్తిహాజ ఆదేశాలు పాటించాలి. దాని ఉదాహరణః ఒక స్త్రీకి రక్త స్రావం ప్రారంభమయి ఆగడము లేదు. అలాంటపుడు తేడా/వ్యత్యాసం ఉందా లేదా గమనించవలెను. ఉదాహరణః పది రోజులు నలుపుగా తరువాత ఎరుపుగా లేక పది రోజులు చిక్కగా తరువాత పలుచగా లేక పది రోజులు బహిష్టు వాసన తరువాత ఎలాంటి వాసన లేదు. అలాంటపుడు మొదటి (అండర్ లైన్లోని) మూడు గుణాలుంటే ఆమె బహిష్టురాళు. ఆ మూడు గుణాలు లేకుంటే ఆమె ముస్తహాజ.

3- రక్త స్రావం ప్రారంభమైనప్పటి నుంచే ఆగకుండా ఉంది. బహిష్టు గడువు తెలియదు. అంతే గాకుండా ఒకే విధంగా ఉండి భేదము కూడా ఏర్పడడము లేదు, లేక అది బహిష్టు అన్న ఖచ్చితమైన నిర్ణయానికి రాకుండా సందిగ్ధంలో పడవేసే విషయాలున్నప్పుడు తన దగ్గరి బంధుత్వంలో ఉన్న స్త్రీల అలవాటు ప్రకారం మొదటి నుంచే ఆరు లేక ఏడు రోజులు బహిష్టు రోజులుగా లెక్కించి, మిగిలనవి ఇస్తిహాజగా లెక్కించవలెను.

## ఇస్తిహాజ ధర్మములు

ముస్తహాజ మరియు పరిశుద్ధ స్త్రీలో ఈ చిన్న భేదము తప్ప మరేమి లేదు.

1- ముస్తహాజా ప్రతి నమాజుకు వుజూ చేయాలి.

2- వుజూ చేసే ముందు రక్త మరకలను కడిగి రహస్యాంగాన్ని దూదితో గట్టిగా బంధించాలి.

## నిఫాసు, దాని ధర్మములు

ప్రసవ కారణంగా గర్భ కోశము నుంచి స్రవించు రక్తాన్ని నిఫాసు అంటారు. అది ప్రసవముతోనైనా, లేక తరువాత ప్రారంభమైనా, లేక

ప్రసవావస్థతో ప్రసవానికి రెండు మూడు రోజుల ముందైనా సరే. అలాంటి స్త్రీ రక్తస్రావం ఆగిపోయినప్పుడే పరిశుద్ధమగును. (కొందరు స్త్రీలు నలభై రోజులకు ముందే రక్తస్రావం నిలిచినప్పటికీ స్నానం చేసి పరిశుద్ధులు కారు. నమాజు ఇతర ప్రార్థనలు చేయరు. నలభై రోజుల వరకు వేచిస్తారు. ఇది తప్పు. ఎప్పుడు పరిశుద్ధురాలయినదో అప్పటి నుండే నమాజులు...... మొదలెట్టాలి). రక్తస్రావం నిలువకుండా నలభై రోజులకు పైగా ఉంటే, నలభై రోజుల తరువాత స్నానం చేయవలెను. "నిఫాసు" కాల పరిమితి నలభై రోజులకంటే ఎక్కువ ఉండదు. నలభై రోజులకు ఎక్కువ అయితే అది బహిష్టు కావచ్చును. (లేదా ఇస్తిహాజా కావచ్చు). ఒకవేళ బహిష్టు అయితే, ఆ నిర్ణిత రోజులు ముగిసి పరిశుద్ధమయిన తరువాత స్నానం చేయవలెను.

పిండము మానవ రూపము దాల్చిన తరువాత జన్మిస్తేనే "నిఫాసు" అనబడును. మానవ రూపం దాల్చక ముందే గర్భము పడిపోయి రక్తస్రావం జరిగితే అది నిఫాసు కాదు. అది ఒక నరము నుంచి స్రవించు రక్తము మాత్రమే. అప్పుడు ముస్తహాజకు వర్తించే ఆదేశమే ఆమెకు వర్తించును. మానవ రూపము ఏర్పడుటకు కనీస కాలం గర్భము నిలిచినప్పటి నుండి ఎనభై (80) రోజులు. గరిష్ఠ కాలం తొంబై (90) రోజులు అవుతుంది.

నిఫాసు ధర్మములు కూడా బహిష్టు గురించి తెలిపిన ధర్మములే.

## బహిష్టు మరియు కాన్పులను ఆపడము

స్త్రీ బహిష్టు కాకుండా ఏదయినా ఉపయోగించదలుచుకుంటే ఈ రెండు షరతులతో ఉపయోగించవచ్చును.

1- ఏలాంటి నష్ట భయముండకూడదు. నష్ట భయమున్నచో అది ధర్మసమ్మతం కాదు.

2- ఒక భర్తకు భార్యగా ఉన్నప్పుడు భర్త అనుమతితో ఉపయో గించాలి.

బహిష్టు కావడానికి ఏదయినా ఉపయోగించదలుచుకంటే ఈ రెండు షరతులతో ఉపయోగించవచ్చును.

1– భర్త అనుమతితో ఉపయోగించాలి.

2– నమాజు, రోజా లాంటి విధిగా ఉన్న ఆరాధనలు పాటించని ఉద్దేశంగా ఉపయోగించకూడదు.

గర్భం నిలువకుండా (కుటుంబ నియంత్రణ కొరకు) ఏదైనా ఉపయోగించదలుచుకుంటే ఈ రెండు షరతులను పాటించాలి.

1– కుటుంబ నియంత్రణ ఉద్దేశంగా చేయుట యోగ్యం లేదు.

2– ఒక నిర్ణీత కాలపరిమితి వరకు అనగా గర్భము వెంటనే గర్భము నిలిచి స్త్రీ ఆరోగ్యానికి హాని కలిగే భయముంటె మాత్రమే. అది కూడా భర్త అనుమతితో. ఇంకా దీని వల్ల ఆమె ఆరోగ్యానికి ఏదైనా హాని కలిగే భయం ఉంటే కూడా చేయించకూడదు.

**సమాప్తం**